ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
21-01-2025
మంగళవారం
మల్కాజిగిరి
టి : 02 | సంచిక : 128 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి






# సింగపూర్ పూర్తి.. ఇక దావోస్ పై ద్రుష్టి

సింగపూర్ పర్యటనలో చివరి రోజున సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పలు ప్రధాన వ్యాపార సంస్థల అధినేతలు, సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ ప్రతినిధులతో సమావేశమై చర్చలు జరిపింది. ఇండియన్ ఓషన్ గ్రూప్ ఫౌండర్ సీఈవో ప్రదీప్తో బిశ్వాస్, డీబీఎస్ గ్రూప్ హెడ్ అమిత్ శర్మ, డీబీఎస్ కంట్రీ హెడ్ లిమ్ హిమ్ చౌన్, మెయిన్ హార్డ్ గ్రూప్ సీఈవో ఒమర్ షాజాద్, బ్లాక్ స్టోన్ సింగపూర్ సీనియర్ ఎండీ, ఛైర్మన్ గౌతమ్ బెనర్జీతో పాటు బ్లాక్ స్టోన్ రియల్ ఎస్టేట్ సీనియర్ ఎండీ పెంగ్ వీ టాన్ తో చర్చలు జరిపింది. హైదరాబాద్ లో పెట్టుబడులు ఉన్న అవకాశాలతో పాటు పరిశ్రమల ఏర్పాటు, అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వ విధానాలను వారికి వివరించారు. రాష్ట్ర ప్రతినిధి బృందం మూడు రోజుల పాటు సింగపూర్‌లో బిజీ బిజీగా గడిపింది.

**జయభేరి, హైదరాబాద్, జనవరి 20:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ పర్యటన విజయవంతంగా ముగిసింది. మూడు రోజుల పర్యటన ముగించుకుని సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు ఆదివారం రాత్రి సింగపూర్ నుంచి బయలుదేరి సోమవారం దావోస్ కు చేరుకున్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జనవరి 20 నుంచి 24 వరకు ఐదు రోజులపాటు పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొని రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తేవడంపై ఫోకస్ చేశారు.తెలంగాణకు ఉన్న అనుకూలతలను దావోస్ వేదికగా చాటి చెప్పి హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్య స్థానంగా మార్చే దిశగా సీఎం రేవంత్ సారథ్యంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం దావోస్ పర్యటిస్తోంది. సింగపూర్ పర్యటన విజయవంతం అయిందని, దాంతో దావోస్ సదస్సుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. గత ఏడాది దావోస్ లో పర్యటించిన అనుభవంతో మరిన్ని పెట్టుబడులు తీసుకొస్తామని తెలంగాణ బృందం దీమాగా ఉంది. సింగపూర్ పర్యటనలో చివరి రోజున సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పలు ప్రధాన వ్యాపార సంస్థల అధినేతలు, సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ ప్రతినిధులతో సమావేశమై చర్చలు జరిపింది. ఇండియన్ ఓషన్ గ్రూప్ ఫౌండర్ సీఈవో ప్రదీప్తో బిశ్వాస్, డీబీఎస్ గ్రూప్ హెడ్ అమిత్ శర్మ, డీబీఎస్ కంట్రీ హెడ్ లిమ్ హిమ్ చౌన్, మెయిన్ హార్డ్ గ్రూప్ సీఈవో ఒమర్ షాజాద్, బ్లాక్ స్టోన్ సింగపూర్ సీనియర్ ఎండీ, ఛైర్మన్ గౌతమ్ బెనర్జీతో పాటు బ్లాక్ స్టోన్ రియల్ ఎస్టేట్ సీనియర్ ఎండీ పెంగ్ వీ టాన్ తో చర్చలు జరిపింది. హైదరాబాద్ లో పెట్టుబడులు ఉన్న

...మిగతాది 2 లో

# ట్రంప్ ప్రమాణంలో హౌడీ మోడీ ట్రూప్

**జయభేరి, న్యూయార్క్, జనవరి 20:**

మెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్.. మంగళవారం రెండోసారి ప్రమాణ స్వీకారం చేయనున్న సంగతి తెలిసిందే. అధ్యక్ష ప్రారంభోత్సవం కార్యక్రమంలో క్యాపిటల్ హిల్ వెస్ట్ ఫ్రంట్ నుంచి వైట్ హౌస్ వరకు ఇనాగరేషన్ పరేడ్ జరగనుంది. ఈసారి అమెరికాలో ప్రమాదకర స్థాయిలో వీస్తున్న శీతల ఉష్ణోగ్రతల కారణంగా వాషింగ్టన్ మెట్రోపై ఇండోర్ స్టేడియంలో ఈ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టెక్సాస్‌కు చెందిన ఇండోఅమెరికన్ సంతతికి చెందిన 30 మంది పురుషులు, మహిళలు కలిగిన 'శివం ధోల్ టాషా గ్రూప్' ప్రదర్శన ఇవ్వనుంది. టెక్సాస్‌కు చెందిన పెర్కషన్ గ్రూప్ ఇది. దీనిని కోట్లాది మంది వీక్షించనున్నారు. అమెరికాలో హైఎనర్జీ భారతీయ సాంప్రదాయ డ్రమ్ బృందం ఇంత గొప్ప వేదికపై ప్రదర్శించడం ఇదే మొదటిసారి. శివమ్ ధోల్ తాషా పాఠక్ సాంప్రదాయ మతపరమైన కార్యక్రమాలకు అతీతంగా ప్రదర్శనలు ఇస్తుంది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా పలు చోట్ల ఇది ఖ్యాతిని పొందింది. ధోల్ తాషా డైనమిక్ మ్యూజిక్‌ని ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను పరిచయం చేసింది. గతంలో ఆఫ్రికన్, జపనీస్ పెర్కషనిస్ట్‌లతో సహకారం, NBA - NHL గేమ్‌ల కోసం హాఫ్‌టైమ్ షోలు, హౌడీ మోడీ ఈవెంట్, ICC T20 వరల్డ్ కప్ ప్రారంభ వేడుకలకు ప్రదర్శనలు ఇచ్చింది. భారత్ - యుఎస్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అద్దంపట్టేలా 2019లో హ్యూస్టన్‌లో జరిగిన హౌడీ మోడీ ఈవెంట్‌లో ఈ బృందం కూడా ప్రదర్శన ఇచ్చింది. మోడీ, ట్రంప్‌లు అరేనాలోకి ప్రవేశించినప్పుడు ఈ బృందం అద్భుతమైన స్వాగతం పలికింది. ఇప్పుడు మళ్లీ ట్రంప్ ప్రమాణ స్వీకారానికి ఈ ట్రూప్‌కి ఆహ్వానం అందింది. శివమ్ ధోల్ తాషా గ్రూప్ సభ్యులు తెల్లటి కుర్తాలు, పసుపు రంగు నెహ్రూ జాకెట్లు, సాఫాలు (తలపాగాలు) ధరించి వివిధ డ్రమ్ములతో ప్రదర్శన ఇవ్వనున్నారు. ఈ రోజు జరిగే పరేడ్‌లో.. US ఆర్మీ, మెరైన్స్, నేవీ, ఎయిర్‌ఫోర్స్, US కోస్ట్ గార్డ్ ప్లాటూన్‌ల వెనుక నడుస్తూ ఈ బృందం ప్రదర్శనలు ఇవ్వనుంది. ఇది ప్రధాన ప్రారంభోత్సవం తర్వాత ప్రారంభమవుతుంది.

# తెలంగాణ జనతా గ్యారేజ్





**జయభేరి, హైదరాబాద్, జనవరి 20:**

తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ కార్మిక విభాగం డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు పాల్గొన్నారు. ఇది తెలంగాణ భవన్ కాదు తెలంగాణ జనతా గ్యారేజ్ అని పేర్కొన్నారు. అధికారం కోల్పోయిన కూడా పోరాటపటిమ పోలేదన్న రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ కార్మిక విభాగం పోరాడుతుంది హమాలీల సమస్యలు ఏంటో తెలుసుకోకుండానే చాలామంది ముఖ్యమంత్రులు ఈ రాష్ట్రంలో పనిచేశారు కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అయ్యాక మొదటి 15 రోజుల్లోనే హమాలీలను పిలుచుకొని మాట్లాడి వాళ్ళ సమస్యలను పరిష్కరించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు ఎనిమిది రూపాయలు ఉన్న హమాలీ కూలీ ఆయ హయాంలోనే 26 రూపాయలకు చేరింది. కరోనా కాలంలో కెసిఆర్ ప్రెస్ మీట్ కి తెలంగాణ తో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా టీవీల ముందు ఎదురు చూశారు. ఆయన చెప్పే మాట వినాలి అని చూశారు 35 లక్షల మంది వలస కార్మికులు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు అన్న కేసీఆర్ గారు, మనసున్న ముఖ్యమంత్రిగా, కార్మిక పక్షపాతిగా కరోనా కాలంలో

...మిగతాది 2 లో

# సంజయ్ రాయ్ కు జీవిత ఖైదు



**జయభేరి, కోల్ కత్తా, జనవరి 20:**

దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం కేసులో కోల్‌కతాలోని సీల్దా కోర్టు జనవరి 18, శనివారం తీర్పు వెలువరించింది. నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. తాజాగా జనవరి 20, సోమవారం అతడికి శిక్ష ఖరారు చేసింది. నిందితుడికి జీవితఖైదు (మరణించే వరకు జైల్లోనే) విధించింది. 50,000 జరిమానా కూడా వేస్తూ సీల్దా కోర్టు తీర్పునిచ్చింది. ఇక బాధితురాలి కుటుంబానికి

...మిగతాది 2 లో




# స్విస్ పెట్టుబడులకు సహకరించండి

■ స్విస్ అంబాసిడర్ మృదుల్ కుమార్ తో సీఎంతో కలిసి మంత్రి లోకేష్ బృందం భేటీ

**జయభేరి, జ్యూరిచ్/దావోస్:**

స్విట్జర్లాండ్ లో ఫార్మా పరిశ్రమ వంద బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగి ఉంది, నోవార్టిస్, రోచె, లోన్జా, ఆల్కాన్ వంటి ఔషధ దిగ్గజ కంపెనీల యూనిట్లను ఎపిలో ఏర్పాటుచేసేందుకు మీవంతు సహకారం అందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. జ్యూరిచ్ లోని హిల్టన్ హోటల్ లో స్విట్జర్లాండ్ లోని భారత రాయబారి మృదుల్ కుమార్ తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలసి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు స్విట్జర్లాండ్‌లోని ఇంజినీరింగ్, ఐటీ, ఫార్మాస్యూటికల్స్, పారామెడికల్ రంగాల్లో 27,300 మంది భారతీయులు పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విదేశీ పెట్టుబడులకు పూర్తి అనుకూలంగా ఉంది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో నూతన పారిశ్రామిక పాలసీలను ప్రకటించారు.

...మిగతాది 2 లో


## సోషల్ మీడియాతో యుద్ధం

...మిగతాది 2 లో

# ఆలయ ధర్మకర్తల ప్రమాణ స్వీకారం

**జయభేరి, జనవరి 20:**

మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజాల్ గ్రామంలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో ఆలయ ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లు హాజరయ్యారు. అంతకు ముందు ఆలయంలో స్వామి వారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్‌గా పెండం లక్ష్మీనారాయణ, ధర్మకర్తలుగా ఎల్లెంకి భారతి, వలందాస్ మురళీ గౌడ్, భీమిడి నీలం సంజీవరెడ్డి, నానిగల్ల హరగోపాల్, గుడిసేని హరికృష్ణ, తూంకుంట జగదీష్ గౌడ్, ఎక్స్ అఫిషియో సభ్యులు కందాల రామచార్యులు నియమితులయ్యారు. వీరిచే దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్‌స్పెక్టర్ మోహన్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేశ్ యాదవ్, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్ లు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని, అదేవిధంగా దేవాలయ అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వెల్లడించారు.





ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, నియోజకవర్గ ఏ, బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, వేముల మహేష్ గౌడ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, శామీర్ పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాక్షీ శంకర్ గౌడ్, మేడ్చల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోమారం రమణ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ ముజీ బుద్దీన్, కౌన్సిలర్లు సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పచ్చిమడ్ల నర్సింగ్ రావు, మున్సిపల్ కమిషనర్ ఆర్ వెంకట్ గోపాల్, రాష్ట్ర సర్పంచ్లు ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్లు పీసరి శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి లావణ్య శంకర్ గౌడ్, దోసకాయల వేంకటేశ్, టీపీసీసీ కార్యదర్శి పీసరి మైపాల్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఓబిసి సెల్ అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్, జిల్లా సీనియర్ నాయకులు రోండా మల్లా రెడ్డి, జిల్లా యన్ యస్ యుఐ అధ్యక్షుడు రాహుల్ యాదవ్, నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పానుగంటి మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తటాకం అభిలాష్, మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్, రామాలయం మాజీ చైర్మన్లు పన్నాల వీరా రెడ్డి, పన్నాల సుధాకర్ రెడ్డి, మాజీ ధర్మకర్త పట్నం నర్సింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్లు దేవరశెట్టి రాజు, గడ్డం రమేశ్, మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు పట్నం నర్సింహారెడ్డి, నాయకులు ధర్మా రెడ్డి, నారాయణ, బస్వా రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రాము, వేణుగోపాల్ రెడ్డి, రాంమోహన్, దర్శన్ గౌడ్, మురళి గౌడ్, జాఫర్, నాగమణి, రవీందర్ గౌడ్, దుర్గయ్య, భిక్షపతి, ప్రదీప్ కుమార్, మధుసూదన్ రెడ్డి, బాలకృష్ణ, భూపాల్ రెడ్డి, సాయి కుమార్, నాగేశ్ గౌడ్, బాబు, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శశిధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శేశాంత్, గౌతమ్ గౌడ్, మహేందర్, కేశవులు, మణిదీప్ రెడ్డి, రాజు, శ్రీకాంత్ రెడ్డి, నరేష్, రంజిత్, సాయి మనీష్, శివ ప్రసాద్, వేంకటేశ్, శ్రీకాంత్, బాను చందర్, హర్ష రెడ్డి, నవీన్, రోహిత్ రెడ్డి, భరత్ రెడ్డి, మణి తేజ, భరత్ గౌడ్, నరేశ్, భరత్, సాత్విక్ రెడ్డి, అభిలాష్ రెడ్డి, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని, చైర్మన్, ధర్మకర్తలని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## పశు ఆరోగ్య శిబిరాలు

- ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ మౌనప్రియ

**జయభేరి, అనంతపురం :**

జిల్లాలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జనవరి 20వ తేదీ నుంచి 31వ తేదీ వరకు పశు ఆరోగ్య శిబిరాలు గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తరిమెల పశువైద్యాధికారి మౌన ప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం రాష్ట్రంలోని పశుపోషకులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ తగిన నిధులు కేటాయిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తోందన్నారు. ఈ క్రమంలో పశువుల ఆరోగ్యానికి, ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి, పశుపోషణ ఖర్చులు తగ్గించడానికి మరియు ఆర్థిక అండను కలగచేసేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. పశుసంవర్ధక సేవలను పశుపోషకులకు మరింత చేరువ చేయడానికి 20012025 నుండి 31012025 వరకు అన్ని గ్రామలలో పశు ఆరోగ్య శిబిరాలు, అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## రెడ్డి వారి గుండాలమ్మ తీర్థం



**జయభేరి, పరవాడ:**

మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో రెడ్డి వారి గుండాలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని ఈ నెల 22వ తేదిన బుధవారం నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ నిర్వహకులు ఓ ప్రకటనలో తెలియజేసారు. అదే రోజు మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమంతో పాటు సాయంత్రము అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకుని పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి తీర్థ మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటి వారు కోరారు.

# మల్కాజ్ గిరి నియోజకవర్గ రజక సంఘం సమావేశం

- రజకుల సమస్యలను పార్లమెంట్ లో లేవనెత్తుతా - ఎంపీ ఈటల రాజేందర్

**జయభేరి, జనవరి 20:**



రజకుల సమస్యలపై పార్లమెంట్ లో చర్చిస్తామని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ జిల్లా శామీర్ పేటలోని ఈటల నివాసం వద్ద మల్కాజ్ గిరి నియోజకవర్గ రజక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రజకుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రజకులకు కమ్యూనిటీ భవనం, దోబిఘాట్, ప్రహరీ గోడ నిర్మిస్తామని తెలిపారు. ఇక వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో రజకుల సమస్యలను లేవనెత్తి వారికి బడ్జెట్ ప్రవేశ పెట్టే విధంగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కీసర రజక సభ్యులు. జూపల్లి సాయిలు. జూపల్లి అశోక్. జూపల్లి రమేష్. తంగళ్ళపల్లి భవాని శంకర్. పిడిశెట్టి శ్రీనివాస్. జూపల్లి రవి. తంగళ్ళపల్లి వెంకటేష్. తంగళ్ళపల్లి సతీష్ కుమార్. తంగళ్ళపల్లి కృష్ణ. జూపల్లి బాలయ్య. జూపల్లి శ్రీకాంత్. తంగళ్ళపల్లి శంకర్. జూపల్లి మురళీమోహన్. జూపల్లి బిక్షపతి. నాయకులు సైదిరెడ్డి, మల్లేశం, వెంకటరాములు, జంపన్న తదితరులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు

- గోడ పత్రికను విడుదల చేసిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల

**జయభేరి, పరవాడ:**




ఈ నెల 20 నుండి నెలాఖరు వరకు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశు సంవర్ధకశాఖ పరవాడ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణ కీర్తి పేర్కొన్నారు. దీనికి సంబందించిన గోడ పత్రికను పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు సుజాత నగర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులందరూ ఈ కార్యక్రమంను ఉపయోగించుకోవాలని పశువైద్య శిబిరాలలో పశువులకు, గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించడం, వ్యాధి నిరోధక టీకాలు, గర్భకోశం వ్యాధులకు చికిత్సలు పశువైద్య నిపుణులు అందజేస్తారని తెలియజేసారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేబడుతున్న ఈ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడిరైతులు వినియోగించుకొని తమ పాడిని అభివృద్ధి చేసుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణకీర్తి, డా.సురేష్‌కుమార్, డా.అశ్విని ప్రపుల్లా, డా.రవికుమార్, డా.జగన్, పశు సంవర్ధక శాఖ సహాయకులు బాలాజీ, భాస్కర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 30 మందికి జరిమానా

- గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి

**జయభేరి, గజ్వేల్, జనవరి 20 :**




గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 30 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 30 మందికి 17 వేల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.



## కమ్యూనిటీ హాల్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ

**జయభేరి, ఉప్పల్ :**

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ కాలనీ సర్వే నెంబర్ 43,44,45 లోని NFC కంపెనీ ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న TSIIC కీ చెందిన ఖాళీ స్థలంలో స్థానికులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ పార్క్ అభివృద్ధి చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ ని కలవగా ఆయన సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్భగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. సంబంధిత అధికారులతో మాట్లాడి స్థలంలో కమ్యూనిటీ హాల్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుభాస్ రెడ్డి ,మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంబిసి చైర్మెన్ తాడూరీ శ్రీనివాస్ నాయకులు భాస్కర్, లక్ష్మి నారాయణ, బాబు, దుర్గయ్య వాసు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే




**జయభేరి, ఉప్పల్ :**

నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నేషనల్ రోడ్ సేఫ్టీ మంత్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్ట్ ఆఫ్ చిల్డ్రన్ పార్క్ ని రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ, మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో MLC పట్నం మహేందర్ రెడ్డి, DPS చైర్మెన్ మల్క కొమురయ్య, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్సీ వాణిదేవి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం, డిప్యూటీ మేయర్ మూత శ్రీలత శోభన్ రెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, పల్లవి స్కూల్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## 2025 క్యాలెండర్ ను ఆవిష్కరణ

- ఆవిష్కరించిన మాజీ మంత్రి చామకుర మల్లారెడ్డి



**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి చామకుర మల్లారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి. అనంతరం అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి, ఉప్పల్ బిల్డర్ అశోషియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, 25వ డివిజన్ కాలనీ ల అధ్యక్ష కార్యదర్శులు, కాలనీ వాసులు, పెద్దలు పాల్గొన్నారు.

## పెదముషిడివాడలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలం పెదముషిడివాడ గ్రామంలో పశుసంవర్ధన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో భాగంగా పరవాడ పశుసంవర్ధన శాఖ వారి చే 390 పశువులకు నట్టలు నివారణకు మందులు ఇవ్వడం జరిగింది. పశువులకు వ్యాధి నిరోధక టీకాలు, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకి గ్రామ రైతులు నుంచి విశేషా స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో పరవాడ పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణకీర్తి, డా.సురేష్‌కుమార్, డా.అశ్విని ప్రపుల్లా, డా.రవికుమార్, డా.జగన్, పశు సంవర్ధక శాఖ సహాయకులు బాలాజీ, భాస్కర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## "గోడమీదిపిల్లి" ఇటు చూస్తుందా.. అటు చూస్తుందా...

జయభేరి, శాయంపేట :

"నవ్విపోదురు గాక నాకేంటి....." అనే సామెతలా ఉంది. గోడమీదిపిల్లి" ఇటు చూస్తుందా.... అటు చూస్తుందా.... అర్థం కాకుండా ఉంది ప్రస్తుత రాజకీయ పరిస్థితి.మానవ సంబంధాలాన్నీ ఆర్థిక సంబంధాలు "గా మారిన ప్రస్తుత తరుణంలో రాజకీయాలు కూడా ఆర్థిక కోణంలోనే మారిపోయాయంటున్నారు. పైరవీలకోసమో, పదవుల కోసమో, నిత్యం పార్టీలు మారుతున్నారనే విమర్శలున్నాయి.రాష్ట్రంలో అధికారం మారిన ప్రతిసారీ పార్టీల్లో వలసలు ప్రవాహంలా మారుతున్నాయి. ప్రతి ఐదేళ్లకొకసారి ప్రతిపక్ష పార్టీలో నుంచి అధికార పార్టీలోకి, అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీల్లోకి మెజారిటీ నాయకులు, కార్యకర్తలు జంపింగ్లు అవ్వడం నిత్యం సాధారణంగా చూస్తున్నదే.ఓ ఐదేళ్లు అధికార పార్టీలో ఉండి అనేక రకాల పదవులుపొంది, అనుభవించి, పనులు చేసి అధికారం పోగానే, అధికారంలోకి వచ్చిన మరో పార్టీలోకి వెంటనే చేరుతున్నారు. ఈ వలసలతో ఎవరు ఎప్పుడు ఏ పార్టీని వీడి ఏ పార్టీలోకి వెళతారోననే టెన్షన్ ఆ పార్టీల నాయకులకు పట్టుకుంది. అధికార పార్టీలోకి వెళుతున్న నాయకులు ఎన్ని పార్టీలు అధికారంలోకి వచ్చాయో, ఆ అన్ని పార్టీలల్లో చేరి చివరికి ఇప్పుడు ఈ అధికార పార్టీలోకి వస్తున్నారు. ఎప్పుడు ఏ పార్టీ అధికారంలో వున్నా ఈ నాయకులే అక్కడ కనిపిస్తారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

## స్టోరేజ్ ట్యాంక్ లో చెలరేగిన మంటలు



జయభేరి, పరవాడ :

అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీలో ఉదయం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకొంది. మెట్రో కెం ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఈటిపి సాల్వంట్స్ స్టోరేజ్ ట్యాంక్ లో చెలరేగిన మంటలు దీనితో భారీగా ఎగసిపడుతున్న మంటలు. మంటలార్పుతున్న ఫార్మా సిటీ ఫైర్ సిబ్బంది.

## ప్రజలందరూ పాల్గొనాలని విజ్ఞప్తి

- తూంకుంట మున్సిపల్ పరిధిలో ప్రజాపాలన దరఖాస్తులపై అభిప్రాయ సేకరణ
- కమిషనర్ వెంకట గోపాల్

జయభేరి, జనవరి 20:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన లో భాగంగా ఈ నెల 26 నుంచి 3 పథకాలను అమలు చేయనుందని తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ తెలిపారు. రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు పథకాలను అమలు చేయనుందని, ఈ పథకాల వివరాలను వార్డుల్లోని ప్రజలకు తెలియచేసి, వారి అభిప్రాయాలు సేకరించడానికి సభ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 21 నుంచి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో షెడ్యూల్ ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ,ప్రజలందరూ ఇందులో పాల్గొనాలని ఆయన కోరారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకున్న భజరంగ్ దళ్



జయభేరి, ములుగు, జనవరి 20:

అక్రమంగా కబేళాలకు తరలిస్తున్న 34 గోవులను భజరంగ్ దళ్ శ్రేణులు ములుగు పట్టుకున్నారు. సిద్దిపేట వైపు నుండి హైదారాబాద్ కి వీటిని తరలిస్తున్నట్లుగా తెలిసింది. గోవులను పోలీస్ స్టేషన్ కి తరలించారు.వైద్య పరీక్షల అనంతరం ఈ 34 గోవులను గోశాలకు తరలించినున్నట్లుగా భజరంగ్ నేతలు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందీగా చట్టాల అమలుతో గోవద నిర్మూలనకు కృషి చేస్తుండగా అక్రమార్కులు మాత్రం పట్టించుకోకుండా యధేచ్చగా తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం ఈ తరలింపుకు అడ్డుకట్టవేసేలా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఈ గోవులను తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు.



# ఎన్నికల కోసము ప్రజలను బలిచేస్తే ఊరుకునేది లేదు

- గ్రామ సభల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయండి.. మాజి ఎఫ్డీసీ ప్రతాప్ రెడ్డి
- రాబోవు ఎన్నికల కోసమే ఈ గ్రామసభలు

జయభేరి, గజ్వేల్, జనవరి 20 :



గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచాక స్థానిక సంస్థలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు ఉన్న సందర్భంగా, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమై అధికారంలో ఉన్నాం కాబట్టి ఎన్నికలలో ఓడిపోతే ప్రజలలో చులకన అయిపోతాం అవహేళన అయిపోతామని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 తేదీతో ప్రజలను మోసం చేయడానికి సిద్ధమైందని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కోసం అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు కేవలం స్థానిక సంస్థల ఎన్నికల కోసం మరొక్కసారి ప్రజలను మోసం చేయడానికి ఊరికి 20 రేషన్ కార్డు లిస్టుతో చేతులు దులుపుకుంటామంటే ఊరుకోబోమని వంటేరు ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ప్రజా పాలన అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చేవరకు పోరాటతామని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు దీన్నిబట్టి చూస్తే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కూడా ఇలాగే ఉంటుందా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

అందరికీ పరమాన్నాలు పెడతామని చెప్పిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్రజలకు పంగనామాలు పెడుతున్నారని వంటేరు ప్రతాప్ రెడ్డి ఎద్దేవ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డు కోసం 12 లక్షల మంది ప్రజా పాలనలో అప్లికేషన్ పెట్టుకుంటే ఆ అప్లికేషన్లను ఎందుకు పరిశీలించడం లేదు అని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించారు, కేవలం లక్ష మందికి మాత్రమే రేషన్ కార్డుల నుంచి చేతులు దులుపుకునే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఉన్నారని తెలిపారు,రేషన్ కార్డుల కోసం ప్రజా పాలనలో దరఖాస్తు స్వీకరించిన కాంగ్రెస్ ప్రభుత్వం అవి కేవలం చెత్తబుట్టకు మాత్రమే పరిమితమయ్యాయని అని ప్రశ్నించారు.రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల కోసం ప్రజలు ఆందోళనలో ఉన్నారని తెలిపారు.పేదలకు రేషన్ కార్డులను దూరం చేసే కుట్రలను కాంగ్రెస్ పార్టీ చేస్తుందని దీనిని ఏమాత్రం సహించబమని రేషన్ కార్డు ఇచ్చేవరకు పోరాటం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం పై రేవంత్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు .28వ తేదీ నుండి గ్రామసభల్లో రేషన్ కార్డుల కోసం ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రజలను కోరారు.అంతేకాకుండా వృద్ధులకు వితంతువులకు, బీడీ చేనేత గీత నేత కార్మికులకు 4000 పెన్షన్ను , మరియు వికలాంగులకు 6000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు, రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల మంది కొత్త పెన్షన్ల కోసం అప్లికేషన్స్ పెట్టుకోగా ఇప్పటివరకు ఒక్కరికి కూడా కొత్త పెన్షన్ ఇచ్చిన దాఖలాలు లేవని తెలిపారు,అంతేకాకుండా రుణమాఫీ కానీ రైతులు ప్రతి గ్రామంలో 150 మందికి పైగా ఉన్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో పూర్తిస్థాయిలో 100% రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు హామీలు అమలు చేయకుండా , రుణమాఫీ కానీ రైతులతో, 4000 పెన్షన్ రానీ వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలు బీడీ చేనేత నేత కార్మికులతో రేషన్ కార్డు లో పేరు లేని కుటుంబాలతో, మహాలక్ష్మి ద్వారా 2500 రాని మహిళలతో, ఇందిరమ్మ ఇండ్లలో జాబితాలో లేని వారి కుటుంబాలు గ్రామాలకు వచ్చే అధికారులను కాంగ్రెస్ నాయకులను అడుగడుగున అడ్డుకోవాలని హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రజలను కోరారు.ఎంపీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని దేవుళ్ల మీద ఓట్లు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు,ఇప్పుడు ఎన్నికలు వస్తున్న సందర్భంగా ప్రజలను మోసం చేయడానికి, ప్రజలను మభ్యపెట్టడానికి, ప్రజలను వంచించడానికి రేవంత్ రెడ్డి మరో నాటకానికి తెరలేపారని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి ఓటు అడిగే నైతిక హక్కు లేదని తెలిపారు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన తర్వాత ఓట్లు అడగాలని హితవు పలికారు.అంతేకాకుండా బీసీ కామారెడ్డి డిక్లరేషన్ 52 శాతం బీసీలకు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను సైతం మోసం చేసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి , గజ్వేల్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, మర్కుక్ ఎంపీపీ పాండు గౌడ్ గజ్వేల్ కో ఆప్షన్ మెంబర్ ఉమర్ తదితరులున్నారు

# ఆగని ఇండ్లు పంపిణీ లొల్లి

- ఐఓసీ ప్రాంగణంలో లబ్ధిదారుల ఆందోళన
- డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సమస్యను కేసీఆర్ పరిష్కరించాలి

జయభేరి, గజ్వేల్, జనవరి 20 :



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ఇంతవరకు లబ్ధిదారులకు కేటాయించలేదని సోమవారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు తమకు కేటాయించిన ఇండ్లను అప్పగించాలని, పట్టాలను పంపిణీ చేయాలని గజ్వేల్ పట్టణ ఐఓసీ ప్రాంగణానికి తరలివచ్చారు. లబ్ధిదారులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసే వరకు కదిలేది లేదని ఐఓసీ వద్దనే కూర్చున్నారు. గజ్వేల్ సిఐ సైదా, ఆర్ఐ కృష్ణ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో మాట్లాడారు. మరో 220 మంది మల్లన సాగర్ నిర్వాసితులకు ప్యాకేజీలు ఇవ్వడం పూర్తయ్యాయని, వారిని ఖాళీ చేయించి ఇల్లు అప్పగిస్తామని తెలిపారు. అయినా పట్టు వీడని డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తమకు వెంటనే ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. సాయంత్రం వరకు రెవెన్యూ అధికారుల్లో చలనం లేకపోవడంతో ఐఓసీ గేటు వద్ద దారికి అడ్డంగా కూర్చుని ధర్నా చేశారు. ఏసిపి పురుషోత్తం రెడ్డి, సిఐ సైదా లు శుక్రవారం లబ్దారులకు ఇండ్లు అప్పగింత, పట్టాల పంపిణీ గురించి మాట్లాడతామని చెప్పారు. ఉదయం నుంచి ఐఓసీ వద్దనే న్యాయం కోసం నిరీక్షించడంతో కొందరు మహిళలు స్పృహ తప్పి పడిపోయారు. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సమస్యను కేసీఆర్ పరిష్కరించాలంటూ మంగళవారం ఉదయం ఎర్రవల్లిలోని కెసిఆర్ ఫామ్హౌస్ ను ముట్టడించనున్నట్లు లబ్ధిదారులు తెలిపారు.





## మండలంలో 29 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు

జయభేరి, సైదాపూర్ :

సైదాపూర్ మండలంలోని 29 గ్రామపంచాయతీలలో ఈనెల 21 నుంచి 24 వరకు అధికారుల సమక్షంలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తాసిల్దార్ దూలం మంజూరు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల సంక్షేమ పథకాల కోసం గ్రామపంచాయతీలలో గ్రామసభలు ఉంటాయి, ఈ అవకాశాన్ని అన్ని గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరినారు.

## వాహన బ్యాటరీల దొంగ అరెస్ట్

జయభేరి, వర్గల్, జనవరి 20 :

వాహన బ్యాటరీలను దొంగతనం చేసే వ్యక్తిని అరెస్టు చేసినట్లు గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గల్ మండలం సింగయపల్లి వద్ద వాహనాల తనిఖీలలో భాగంగా కారు ఆపి తనిఖీ చేయగా కారు డిక్కీలో బ్యాటరీలు ఉన్నాయని అతడిని విచారించగా తాను న్యూ బోయిన్పల్లి గణేష్ నగర్ కు చెందిన పేరాల సందీప్ గా తెలిపాడు. కారు డ్రైవర్ గా పనిచేస్తూనే వాహన బ్యాటరీలను దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపాడు. షామీర్పేట్, ములుగు, గౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడినట్లు నేరంను అంగీకరించాడు. అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# ప్రశ్నించే గొంతులను అణిచివేస్తున్న బిజెపి ప్రభుత్వం

- దేశ రాజకీయాలలో రాచరిక పరిపాలన సాగుతుంది
- రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షరెడ్డి

జయభేరి, గజ్వేల్, జనవరి 20 :



గజ్వేల్ పట్టణంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. అనంతరం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షరెడ్డి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను బిజెపి ప్రభుత్వం అణిచివేతకు గురిచేస్తున్నారని, రాష్ట్రంలో రాచరిక పాలన పోయిందని, కానీ దేశ రాజకీయాలలో రాచరిక పరిపాలన సాగుతుందని ఆక్ష రెడ్డి అన్నారు. దేశ సంపదను ఆదోని అంబానీలకు అమ్ముకుంటున్నారని, ఇట్టి విషయాన్ని ప్రశ్నించినందుకు రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు పెట్టారని పేర్కొన్నారు. భారతదేశానికి సేనాధిపతి వలే సేవలందిస్తున్న రాహుల్ గాంధీ పై అక్రమ కేసులను ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ నేతలపై అక్రమ కేసులు పెడితే బిజెపి అగ్ర నాయకులకు కర్రు కాల్చి వాత పెడతామని ఘాటు వాక్యం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ సి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, జిల్లా మైనార్టీ వైస్ చైర్మన్ జాకీర్, యూత్ అసెంబ్లీ ప్రెసిడెంట్ అజార్, కో ఆప్షన్ నెంబర్ గంగిశెట్టి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి సుఖేందర్ రెడ్డి గాడిపల్లి శ్రీనివాస్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, జగ్గయ్య గారు శేఖర్, జంగం రమేష్ గౌడ్, నేత నాగరాజు, సోక్కం సురేష్, వర్గల్ సాయి, కొండపాక బాబు, కుకునూరు పల్లి వెంకటేష్, మర్కుక్ శ్యాం ప్రసాద్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు ఆసర

జయభేరి, వర్గల్, జనవరి 20 :



బంగ్లా వెంకటాపూర్ లో తల్లి మరణంతో అనాధలుగా మారిన ముగ్గురు చిన్నారులకు వర్గల్ విలేజ్ లో చదువుకున్న 2003&2004 పదవ తరగతి బ్యాచ్ తరపున బియ్యం నిత్యావసర సరుకులు, 6 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.. ఈ కార్యక్రమంలో భాస్కర్, యతీష్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడిపై దాడి హేయమైన చర్య

- ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి
- పీఆర్టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి శశిధరశర్మ



జయభేరి, వర్గల్, జనవరి 20 :

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములుపై జరిగిన దాడి హేయమైన చర్య అని పీఆర్టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి శశిధరశర్మ అన్నారు. సోమవారం మండలంలోని చౌదర్పల్లి ప్రభుత్వ పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులతో కలిసి వారు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాములు ఒక మతానికి సంబంధించి మనోభావాలు దెబ్బతీసేలా చేశారని ఆరోపిస్తూ ఒక వర్గం భౌతికదాడికి దిగడం సమంజసం కాదన్నారు. దాడికి దిగిన దుండగులను శిక్షించాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరెడ్డి, జె.శ్రీనివాస్, జయపాల్రెడ్డి, బుచ్చిరాములు, శ్రీపాల్రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,నాగరాజు పాల్గొన్నారు.




## ఈ సుకుమారి తళుకుకి వెన్నెల కూడా సరితూగదు..

అతుల్య రవి కోయంబత్తూరుకి చెందిన నటి. ఆమె ప్రధానంగా తమిళ చిత్రాలలో నటిస్తుంది. ఆమె 2017లో చలనచిత్ర అరంగేట్రం చేసింది. తర్వాత కొన్ని తమిళ సినిమాల్లో కథానాయకిగా ఆకట్టుకుంది. తెలుగులో కూడా సుపరిచితురాలు. ఈ బ్యూటీ గురించి కొన్ని విషయాలు మీ కోసం.... 21 డిసెంబర్ 1994లో తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులో జన్మించింది అతుల్య రవి. ఈమె అసలు పేరు దివ్య. తమిళనాడులోని కోయంబత్తూరులోని వివేకం మెట్రిక్యులేషన్ హయ్యర్ సెకండరీ పాఠశాలలో పాఠశాల విద్యను అభ్యసించింది. తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులోని కర్పగం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చదివింది. చెన్నైలోని SRM ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో, కోయంబత్తూరులోని శ్రీ కృష్ణ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో చదువుకుంది. 'పల్వాది కాదల్' అనే ఓ తమిళ యూట్యూబ్ షార్ట్ ఫిల్మ్ ద్వారా నటనలో కెరీర్ ప్రారంభించింది ఈ వయ్యారి భామ. 2017లో కాదల్ కన్ కట్టుదే అనే ఓ తమిళ చిత్రంలో కథానాయకిగా సినీ అరంగేట్రం చేసింది ముద్దుగుమ్మ అతుల్య రవి. 2018లో V. Z. దురై యేమాలిలో ప్రధాన పాత్రలో నటించింది. తర్వాత ఎన్నో హిట్ చిత్రాల్లో నటించింది ఈ చిన్నది. 2023లో యంగ్ హీరో కిరణ్ అబ్బవరంకి జోడిగా మీటర్ అనే చిత్రంతో హీరోయిన్‌గా తెలుగుతెరకు పరిచయం అయింది ఈ బ్యూటీ.





## 'హత్య' చేసిందెవరు?

ధన్యబాలకృష్ణ, పూజా రామచంద్రన్, రవివర్మ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'హత్య'. శ్రీవిద్యా బసవ దర్శకురాలు. ఈ నెల 24న విడుదలకానుంది. ఈ సందర్భంగా సోమవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. హత్యా రహస్యం చుట్టూ అల్లుకున్న ఈ కథ ఆద్యంతం ఉత్కంఠను పంచుతుందని.. సుధ, సలీమా పాత్రల్లో ధన్యబాలకృష్ణ, పూజా రామచంద్రన్ అద్భుతమైన నటనను కనబరిచారని దర్శకురాలు పేర్కొంది. ఈ సినిమా ద్వారా తెలుగు ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇవ్వడం ఆనందంగా ఉందని పూజా రామచంద్రన్ తెలిపింది. నిర్మాణపరంగా మంచి క్వాలిటీతో తెరకెక్కించామని చిత్ర నిర్మాత ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

### నాగార్జున ఇంట మోగనున్న పెళ్లిభాజాలు..

## అఖిల్ జైనాబ్ పెళ్లి డేట్ ఫిక్స్..!

టాలీవుడ్ మన్మధుడు నాగార్జున ఇంట మరోసారి పెళ్లిభాజాలు మోగనున్నాయి. హీరో అక్కినేని అఖిల్ పెళ్లి త్వరలోనే జరుగనున్నది. జైనాబ్ రవడ్జీతో అఖిల్ ఎంగేజ్‌మెంట్ గతేడాది నవంబర్ 26న జరిగిన విషయం తెలిసిందే. వీరిద్దరి నిశ్చితార్థానికి సంబంధించిన ఫోటోలను నాగార్జున సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ ఎంగేజ్‌మెంట్ జరిగిన విషయాన్ని ప్రకటించారు. తాజాగా వీరిద్దరి పెళ్లికి డేట్ ఫిక్స్ చేసినట్లు సమాచారం. మార్చి 24న వీరిద్దరి పెళ్లి జరుగుందని తెలుస్తున్నది. అయితే, అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. అఖిల్ పెళ్లిని గ్రాండ్‌గా నిర్వహించేందుకు నాగ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. వివాహానికి సినీ, రాజకీయ ప్రముఖులను ఆహ్వానించనున్నారు. అఖిల్, జైనాబ్ పెళ్లి సైతం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలోనే జరుగనున్నట్లు సమాచారం. లేదంటే డెస్టినేషన్ వెడ్డింగ్‌కి వెళ్లే ఛాన్స్ ఉందని.. ఆ తర్వాత హైదరాబాద్‌లో రిసెప్షన్ నిర్వహించనున్నట్లు టాక్ నడుస్తున్నది. త్వరలోనే అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. అఖిల్ సోదరుడు నాగచైతన్య ఇటీవల ప్రముఖ నటి శోభితా ధూళిపాళను పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. అన్నపూర్ణ స్టూడియోలో ఏర్పాటు చేసిన వేదికపై సంప్రదాయబద్ధంగా పెళ్లి జరిగింది. ఈ వివాహానికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.







Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com